

## నువ్వు నిజంగా ఫైర్

సినిమా : సమంత నటించిన వెబ్ సిరీస్ 'సిటడెల్: హనీ బన్నీ రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. తాజాగా దీనిని మలయాళీ నటి పార్వతీ తిరువోతు వీక్షించారు. సిరీస్ అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. ఏజెంట్ హనీగా సామ్ నటన మైండ్ బ్లోయింగ్ అని అన్నారు. "ఎప్పటి నుంచో ఈ సిరీస్ చూడాలనుకుంటున్నా. కాకపోతే ఆలస్యమైంది. సిరీస్ అద్భుతంగా ఉంది. దీనిని చూసి నేను ఆశ్చర్యానికి గురయ్యా. ఏజెంట్ హనీ (సమంత) నువ్వు నిజంగానే ఒక ఫైర్. అద్భుతంగా యాక్ట్ చేశావు. నిన్ను ఇలాంటి పాత్రల్లో చూస్తుంటే నాకెంతో ఆనందంగా ఉంది. ముఖ్యంగా యాక్షన్ సన్నివేశాల్లో అదరగొట్టేశావు" అని పేర్కొన్నారు. దీనిపై సమంత ఆనందం వ్యక్తం చేశారు.



## నానా హైరానా ..

సినిమా: రామ్ చరణ్ హీరోగా శంకర్ తెరకెక్కించిన 'గేమ్ ఛేంజర్'లో హై బడ్జెట్ పాటలనే ప్లాన్ చేశారు. అందులో నుంచి ఒక పాట అయిన 'నానా హైరానా' తాజాగా విడుదలయ్యింది. తమన్ సంగీతం. ఈ పాటను కార్తిక్, శ్రేయా ఘోషల్ పాడారు. ఇప్పటికే ఈ సాంగ్‌పై హైప్ క్రియేట్ చేయడం కోసం ఒక రిహార్సెల్ వీడియోను విడుదల చేశారు. అప్పటినుండే ఈ పాట కోసం ఫ్యాన్స్ అంతా ఎదురుచూస్తుండగా.. తాజాగా దీని పూర్తి లిరికల్ వీడియో విడుదలయ్యింది. ఇప్పటికే ఈ మూవీ నుండి 'జరగండి' అనే పాట విడుదలయ్యింది. అది డ్యాన్స్ నెంబర్ కాబట్టి అందులో వీరి డ్యాన్స్ మాత్రమే హైలెట్ అయ్యింది. కానీ 'నానా హైరానా' అలా కాదు.. సినిమాలో వీరిద్దరి కెమిస్ట్రీ ఏ రేంజ్‌లో ఉంటుందో ఈ పాటతోనే బయటపెట్టారు దర్శకుడు శంకర్. 'నానా హైరానా' అంటూ సాగే ఈ పాట లిరికల్ వీడియో మాత్రమే విడుదలయినా ఫుల్ వీడియో సాంగ్ ఎలా ఉండబోతుందని ప్రేక్షకులకు ఐడియా వచ్చేస్తుంది. ఇది ఫుల్ వీడియో సాంగ్ కాదు కాబట్టి లిరికల్ వీడియోలో చూసినంత వరకు శంకర్ మార్క్ కనిపిస్తోందని, లొకేషన్స్ చాలా రిచ్‌గా ఉన్నాయని ఆడియన్స్ అనుకుంటున్నారు.

ramcharan






## షాక్ లో ఐశ్వర్య.. ఎందుకంటే

సినిమా : దుబాయ్ లో జరిగిన ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌లో ఐశ్వర్యారాయ్ అని పేరును స్క్రీన్ పై డిస్ ప్లే అయ్యింది. ఇంటిపేరైన బచ్చన్ కనిపించకపోవడంతో అభిషేక్ బచ్చన్ నుంచి విడాకుల పుకార్లకు ఇది మరింతగా ఆజ్యం పోసింది. దుబాయ్ ఈవెంట్లో ప్రొజెక్ట్ చేసిన స్క్రీన్‌పై `బచ్చన్`ని ఎందుకు తొలగించారు? ఇది ఐశ్వర్య రాయ్ కి తెలియకుండానే జరిగిందా? అంటూ నెట్టిజన్లు లాజిక్ వెతుకుతున్నారు. దుబాయ్‌లో జరిగిన గ్లోబల్ ఉమెన్స్ ఫోరమ్ వేడుకలో దీనిని కనుగొన్నారు. వేడుకలో ఐశ్వర్యారాయ్ బచ్చన్ ఉన్నారు. స్త్రీల ఆత్మాభిమానం గురించి ఐష్ ఈ వేడుకలో మాట్లాడారు. గ్లోబల్ ఐకాన్ ఐశ్వర్యారాయ్ స్పాట్‌లైట్‌లో ఉన్న ఈవెంట్ నుంచి ఒక వీడియో ఇంటర్నెట్‌లో చక్కర్లు కొడుతోంది. ఓవైపు ఐష్ మాట్లాడుతున్న వీడియో కదులుతుండగానే, పేరులో బచ్చన్ కనిపించకపోవడం ఆశ్చర్యపరిచింది.



## మీలో ఇది లేకుంటే కనెక్ట్ కాలేరు

నెపోటిజం వల్ల సినీ కుటుంబాలకు చెందిన వాళ్లకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని విమర్శలు రావడం సర్వసాధారణం. కానీ, ఈ వివాదం కేవలం పరిశ్రమ వరకే పరిమితం కాకుండా, ప్రేక్షకులు, మీడియా కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని నటి కృతి సనన్ వ్యాఖ్యలు చేశారు. గోవాలో జరిగిన 55వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ఈ అంశంపై అభిప్రాయాలను పంచుకున్నారు. "నెపోటిజానికి కారణం ఒక్క పరిశ్రమ కాదు. ప్రేక్షకులు, మీడియా కూడా సమానంగా బాధ్యత వహిస్తాయి. మీడియా తరచూ స్టార్ కిడ్స్‌పై ఎక్కువ ఫోకస్ చేస్తుంది. అది చూస్తూ, ప్రేక్షకులు వారిని చూసేందుకు ఆసక్తి చూపుతారు. దాంతో, పరిశ్రమ వాళ్లతోనే సినిమాలు చేయాలని భావిస్తుంది. ఈ సర్కిల్ ఒక దశలో ఆగకుండా కొనసాగుతూ ఉంటుంది," అని కృతి వివరించారు. అయితే, ప్రతిభ ఉంటేనే అవకాశాలు లభిస్తాయని, టాలెంట్ లేకపోతే పరిశ్రమలో నిలవడం అసాధ్యమని ఆమె అన్నారు. మీరు ఎంతటి ఫ్యామిలీ నుంచి వచ్చినా, మీలో టాలెంట్ లేకపోతే ప్రేక్షకులతో మీకు కనెక్ట్ కావడం చాలా కష్టం. టాలెంట్ ఉన్నవారికి ప్రేక్షకులు ఎప్పుడూ గౌరవం ఇస్తారు," అని కృతి నెపోటిజంపై మరింత స్పష్టత ఇచ్చారు.